www.aakshitha.com

People's voice


# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 10 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08



## నాణ్యమైన భోజనం అందించాలి

### నాణ్యత లోపిస్తే చర్యలు

### కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.గురువారం జడ్చర్ల మండలంలోని కోడుగల్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం తీరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అన్నంలో కొద్దిగా వడ్ల గింజ మెరికలు ఉండడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యంను మంచి కడిగి వండి, విద్యార్థులకు మంచిగా రుచికరమైన భోజనం అందించాలన్నారు. కళాశాలలో ఫుడ్ కమిటీ భోజన నాణ్యత పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించ కుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తొద్దు

### సివిల్ సప్లయ్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



వలిగొండ /అక్షిత న్యూస్ : ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తొద్దని సివిల్ సప్లయ్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశించారు. వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను గురువారం సివిల్ సప్లయి కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని, ప్యాడి ఫ్యాన్లతో తాలు లేకుండా పడుతున్న తీరును, మట్టి, తాలు వేరు చేసే మిషన్లను పరిశీలించారు. అదేవిధంగా రైతులకు ధాన్యం నింపేందుకు సరిపోయే బస్తాలు ఉన్నాయా? లేదా? అని గన్ని బ్యాగుల గోడౌన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. బీహార్ ఎన్నికల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత ఏర్పడవచ్చు అని అందుకు ప్రత్యామ్నాయ ..మిగతా 2లో

## పరిహారం అందక కోర్టు మెట్లెక్కిన రైతులు

### 23 ఏళ్లుగా రైతుల నిరీక్షణ

### జగిత్యాల ఆర్డీవో ఆఫీస్ జప్తు

### కోర్టు ఆదేశాలతో సామాగ్రి జప్తు







జగిత్యాల, అక్షిత ప్రతినిధి : పరిహారం అందక రైతులు కోర్టు మెట్లెక్కారు. రైల్వే లైను కోసం తీసుకున్న భూములకు రైతులకు పరిహారం చెల్లించకపోవడంతో కోర్టు సీరియస్ అయింది. ఈ మేరకు జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలోని సామాగ్రిని కోర్టు ఆదేశాలతో సిబ్బంది జప్తు చేశారు. పెద్దపల్లి-నిజామాబాద్ రైల్వే లైన్ కోసం జగిత్యాల పరిధిలో రైతుల నుంచి సుమారు 100 ఎకరాల ..మిగతా 2లో

## ఐదు వేల మందికి ఉపాధి

### ఇంజనీరింగ్ క్లస్టర్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ప్రారంభం

### రావల్ కోల్ లో 44 ఎకరాలలో మైక్రో ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ప్రయత్నం

### ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



మేడ్చల్, అక్షిత ప్రతినిధి : మేడ్చల్ మండలంలోని రావల్ కోల్ లో మైక్రో ఇండస్ట్రియల్ అసోసియేషన్ వారి బాలానగర్ ఇంజనీరింగ్ క్లస్టర్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ను గురువారం మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎంప్లాయిమెంట్ జనరేషన్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరాటపడు తున్నానన్నారు. గతంలో ..మిగతా 2లో

## పట్టణ ప్రగతికి చింత కృషి

### మీడియాతో బిఆర్ఎస్ నాయకుల వెల్లడి





మెదక్, అక్షిత బ్యూరో : సదాశివపేట పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, మాజి మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ చింతా గోపాల్ లు అన్నారు. గురువారం సదాశివపేట పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి టియుఎఫ్ ఐడిసి నిధులతో రూ పది కోట్లు పనులకు ఈనెల 7న టెండర్లు పిలవబడిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ముఖ్యమంత్రి నిధుల ద్వారా మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రూ 25 కోట్లు మంజూరు చేయించడం ..మిగతా 2లో

## పట్టణ ప్రగతికి చింత కృషి

**మొదటి పేజీ తరువాయి...**

జరిగిందన్నారు. అందులో మొత్తం 324 పనులకు గాను 208 పనులకు మాత్రమే ప్రభుత్వం రూ 13 కోట్లు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబించి సదాశివపేట పట్టణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోడూర్ అంజయ్య, అక్బర్ హుస్సేన్, ఇంద్ర మోహన్ గౌడ్, నాగుల విజయ్ కుమార్, నాగనాథ్, బరాడి శివ, నాసీర్, వాదోని రాజు, జబ్బర్, దిడిగే నాగేష్, ఫణి, కామేల్, ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం హరికృష్ణ, డిఎస్ఓ రోజారాణి, డిటి బాలమణి, కార్యదర్శి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అడసర్లపాడులో పోషణా మాస ర్యాలీ



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** గురువారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామంలో ఐసీడీఎస్ బీరాపల్లి సెక్టార్ సూపర్ వైజర్ భవాని ఆద్వర్యంలో పోషణామాస%శీ% సందర్భంగా భారీ ర్యాలీ చేశారు.తక్కువ ఖర్చుతో కలిగిన పౌష్టికాహారమైన కూరగాయలతో,పప్పు దినుసులతో ప్రదర్శన నిర్వహించారు.అనంతరం లబ్ధిదారులతో,అంగన్వాడీ టీచర్స్ తోప్రతిజ్ఞచేశారు.ఆహారపదార్థాలలో నూనె,చక్కెర తక్కువ వాడాలని దీంతో ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు భవాని తెలిపారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత శుభ్రత అవసరమని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,చిన్నారులు,గ్రామస్థులు,అంగన్వాడీ టీచర్స్ పద్మ, శాలిని,నిర్మల,విజయకుమారి,వెంకటమ్మ,ఆయాలు పాల్గొన్నారు.

## టి.బి.సి.డబ్ల్యూ.ఎఫ్. రాష్ట్ర కమిటీలో ఖమ్మంజిల్లాకు ఆరు స్థానాలు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఈ నెల 8,9 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ %డ% అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు జరిగిన విషయం పాఠకులకు విదితమే.అట్టి మహాసభలలో ఖమ్మంజిల్లా నుండి ఆరుగురు భవన నిర్మాణ కార్మికులకు స్థానం దక్కింది.తిరిగి రెండవసారి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ముదాం శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. రాష్ట్ర మహాసభలకు ఖమ్మం జిల్లా నుండి 33 మంది ప్రతినిధులు హాజరు అయ్యారు.ఖమ్మం జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దోనోజు లక్ష్మయ్య రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికయారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లు అయిన మేడికొండ నాగేశ్వరరావు, ఎర్ర మల్లికార్జున్,బోయినపల్లి వీరబాబు,భుచ్యాల భద్రమ్మలు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి ముదాం శ్రీనివాసరావు చరవానిలో మాట్లాడుతూ రెండు రోజులు ఎంతో ఉత్సాహ పూరిత వాతావరణంలో అమరజీవి కూకట్ల శంకర్ నగర్ లో మహాసభలు జరిగాయని తెలిపారు.

# ఐదు వేల మందికి ఉపాధి

**మొదటి పేజీ తరువాయి...**

పెద్దపెద్ద మిషనరీస్, ఎక్విప్మెంట్ ఇంపోర్ట్ చేసుకునే వాతావరణం ఉండేదన్నారు. మోడీ వచ్చిన తర్వాత మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా పేరుతో ఆటోమొబైల్స్, రక్షణ రంగ పరికరాల ఉత్పత్తి, ఎక్స్ పోర్ట్ ఘనణీయంగా పెరిగిందని వారు తెలిపారు. రక్షణ రంగ పరిసరాలకు, రీసెర్చ్ కు హైదరాబాద్ సెంటర్ గా ఉందని, రావల్కోల్ గ్రామంలో 44 ఎకరాలలో 200 మంది పాత ఎంటర్ ప్రైస్ తో మైక్రో ఇండస్ట్రీస్ ఏర్పడబోతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడున్నర కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర కోట్ల ఇన్ఫ్రాస్ట్రక్చర్






డెవలప్మెంట్ కోసం ఇచ్చిందని గుర్తు చేశారు. ఆటోమొబైల్ ఇతర రంగాలలో మైక్రో ఇండస్ట్రియల్ అసోసియేషన్ వారి పాత్ర ఉండాలని కోరుకుంటున్నామన్నారు. మైక్రో ఇండస్ట్రీస్ అసోసియేషన్ వారు 5000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పిస్తానని చెప్పారని, ఇది మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామ్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ జేడీ శివ శేషగిరి రావు, గోపాల్, కమిటీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, నరేంద్ర చారి, విక్రమ్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్, రాజి రెడ్డి, సతీష్ సాగర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం అందక కోర్టు మెట్లెక్కిన రైతులు

**మొదటి పేజీ తరువాయి...**

భూమిని 23 ఏళ్ల క్రితం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఎకరాకు రూ.1.30 లక్షల చొప్పున రైతులకు నష్టపరిహారం అప్పటి ప్రభుత్వం చెల్లించింది. అయితే విలువైన భూములుకావడంతో రైతులు నష్టపోతున్నామని జగిత్యాల సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో 2010లో న్యాయస్థానం.. రైతులకు ఎకరాకు రూ. 10 లక్షల నష్టపరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఆర్డీవో హైకోర్టును ఆశ్రయించగా విచారణ జరిపిన ధర్మాసనం.. 2014లో ఎకరాకు రూ.15 లక్షల నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. మరోసారి ప్రభుత్వం తరఫున ఆర్డీవో 2018లో సుప్రీంకోర్టుకు వెళ్లగా సర్వోన్నత న్యాయస్థానం సివిల్ కోర్టు ఉత్తర్వుల మేరకు ఎకరాకు రూ.10 లక్షల నష్టపరిహారంతో పాటు ఇతరత్రా చార్జీలను రైతులకు చెల్లించాలని స్పష్టం చేసింది. ఇంతవరకు రైతులకు పూర్తి




స్థాయిలో ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకపోవడంతో బాధిత రైతులు ఇటీవల కోర్టును ఆశ్రయించగా ఆగ్రహం వ్యక్తం చేసిన సివిల్ కోర్టు జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలోని సామాగ్రిని జప్తు చేయాలని ఆదేశించింది. దీంతో సిబ్బంది కార్యాలయంలోని సామగ్రిని తీసుకెళ్లడం జరిగింది.

## ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్

# రేవంత్ ఫార్ములా ఇదే

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**మెదక్, అక్షిత బ్యూరో:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన సిద్ధంగా ఉండాలని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేను కలసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు.జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో పార్టీ పరంగా బలమైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడంతో పాటు జెడ్పీలను సైతం కైవసం చేసుకోవాలని సూచించారు. స్థానిక



సంస్థలు నిర్వహించడంలో ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ రేవంత్ ఫార్ములా ఇదే అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. కార్యక్రమంలో లో కంది మండల బిఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

# ఓటు చోర్ పై సంతకాల సేకరణ

## సంతకాల సేకరణలో అగ్రభాగాన నిలవాలి

## ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** నల్గొండ పట్టణంలోని 31 వార్డులో సంతకాల సేకరణ పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిజెపి చేస్తున్న ఓటు చోర్ సంతకాల సేకరణ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ పట్టణంలోని 31వ వార్డులో ఓట్ చోర్ పై పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గురి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బిజెపి ఓట్ చోర్ తో ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో అధికారంలోకి రావాలని చూస్తుందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రంలో కూడా ఓట్ చోర్ కు పాల్పడిందని విమర్శించారు. రాత్రికి రాత్రి 60 లక్షల ఓట్లు నమోదు చేసిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు టిపిసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టిపిసిసి జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామా లలో ఓట్ చోరిపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో 100కు పైగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి రాష్ట్రపతికి, ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 వరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాగా ఓట్ చోర్ పై నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మనిమద్దె సుమన్, పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి విఘాతం ఓటు చోరీ

## కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి





**వరంగల్, అక్షిత బ్యూరో:** ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోరీ పోరాటానీ కి మద్దతుగా గురువారం పోచం మైదాన్ లోని కెమిస్ట్రీ భవన్ లో సంతకాల సేకరణ కార్యక్రమం స్థానిక 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ స్వామి మాట్లాడుతూ ఓటు చోరీ అనేది ప్రజలను మోసం చేసి గెలవడమేనని ప్రజాస్వామ్యం లో ఇది తప్పుడు మార్గంలో ఎన్నిక కావడం అని దొంగ ఓట్లు వేయించుకొని ప్రభుత్వం చేపట్టినంత మాత్రాన ప్రజల బలం ఉన్నట్లు కాదని సక్రమమైన పద్ధతిలో ప్రజాస్వామ్యహితంగా ప్రజలతో ఎన్నుకోబడటమే నిజమైన ప్రజాస్వామ్యం అని అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలందరూ ఆధార్, ఓటర్ కార్డు సంతకాలతో ఓటు చోరీ కార్యక్రమానికి సంబంధించిన లెటర్స్ పంపించారు. డివిజన్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు జన్ను ప్రమోద్ తుమ్మల భాస్కర్ జన్ను ఆనంద్ కుమార్ ఈసం పెల్లి రవి జూపాక సురేష్ జన్ను ప్రశాంత్ జన్ను శ్రీను ఈసంపల్లి మహేష్ జన్ను లడ్డు రియాజ్ ఎండి తాజ్ ఎండి గని జన్ను సుధాకర్ జన్ను రవి సుంచు జితేందర్ మంద సన్నీ కలకోట సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సీటు సాధించిన విద్యార్థులను అభినందించిన సీపీ



**వరంగల్, అక్షిత బ్యూరో:** యం.బి. బి.ఎస్ లో సీటు సాధించిన పోలీస్ పిల్లలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా సత్కరించి అభినందనందించారు. కొద్ది రోజుల క్రితం యం. బి. బి. ఎస్ మొదట విడత కౌన్సిలింగ్లో సెంట్రల్ జోన్ డీసీపీ, షేక్ సలీమా కుమార్తె తాన్య సభ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, హెూంగార్డ్ బాలకిషన్ కుమారుడు ముప్పా చందుకు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు, మరో హెూం గార్డ్ మోహన్ కుమార్తె భవాని ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలో సీటు సాధించింది.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని.. వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని, తమ పిల్లలు యం. బి. బి. ఎస్ సీటు సాధించడం కృషి చేసిన తల్లిదండ్రుల కు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అడిషనల్ డీసీపీ లు శ్రీనివాస్, ప్రభాకర్ రావు, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ తో హెూం గార్డ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హెూంగార్డు మృతి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** కంటైనర్ లారీ ఢీకొట్టడంతో హెూంగార్డు మృతి చెందిన సంఘ టన మండల కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్లో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కూరెళ్ల ఉపేంద్ర చారి (36) రామన్నపేట పోలీస్ స్టేషన్ లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. డ్యూటీలో భాగంగా తెల్లవారుజామున వెహికల్ చెకింగ్ చేస్తుండటంతో భువనగిరి నుండి చిట్యాల వైపు వెళ్తున్న లారీ కంటైనర్ డ్రైవర్ అతివేగంతో.. అజాగ్రత్తగా అతనిపైకి దూసుకెళ్లడంతో తల చితికిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలం వద్ద పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన హెూంగార్డ్ కూరెళ్ళ ఉపేందర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట పోలీస్ స్టేషన్ నందు హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సిరిపురం గ్రామానికి చెందిన కూరెళ్ళ ఉపేందర్ చారి గురువారం తెల్లవారుజామున డ్యూటీలో లారీ ఢీకొని మరణించగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి ఉన్న ఉపేందర్ మృతదేహానికి నివాళులర్పించారు.

# పిడుగు పడి పాడి గేదె మృతి



**వలిగొండ/ అక్షిత న్యూస్:** బుధవారం రోజున రాత్రి ఉరుములు మెరుపులతో పిడుగు పడి గేదె మృతి చెందిన ఘటన వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం చిలుకల లింగస్వామి కి చెందిన వ్యవసాయ బావి వద్ద చెట్టుపై పిడుగు పడింది. అదే చెట్టుకు కట్టేసిన గేదె పిడుగు పడి మృతి చెందడం జరిగింది. దీని విలువ సుమారు లక్ష ఇరవై వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.ప్రభుత్వం తరపున సహాయం చేయాలని రైతు కోరారు.

## బిఎస్పీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ వర్ధంతి



**వలిగొండ/ అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్సీరామ్ 19వ వర్ధంతి కార్యక్రమాన్ని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉద్యమకారులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజ్యాంగం అమలు కోసం కాన్షిరాం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ గుండు కృష్ణ, సాయిని యాదగిరి, సంగిశెట్టి క్రిస్టఫర్ మన్ను నరసింహ,చేగురి అజయ్, ఎడవెల్లి చందు, విజయ్ రాజు, కృష్ణ స్వామి, వెంకటేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా సర్పంచ్ చేస్తే రూ.25లక్షలు ఊరి అభివృద్ధికి విరాళంగా ఇస్తా పాత్లావత్ నూరియా నాయక్...!!

**తండా వాసులకు బంపర్ ఆఫర్.**



**రంగారెడ్డి జిల్లా అక్షిత ప్రతినిధి:** తనను సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి రూ. 25 లక్షలు విరాళం ఇస్తానంటూ గిరియగుట్ట తండా పాత్లావత్ నూరియా నాయక్ తండా ప్రజలకు బంపర్ ఆఫర్ ప్రకటించాడు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని గిరియగుట్ట తండా గ్రామపంచాయతీలో దాదాపుగా 550 మంది ఓటర్లు ఉండగా రిజర్వేషన్ ఖరారైన నేపథ్యంలో సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి రూ. 25 లక్షలు విరాళంగా ఇస్తానని గిరాయగుట్ట, నాగర్లగడ్డ తండాలను అభివృద్ధి చేసి చూపిస్తానని, గ్రామానికి చెందిన రైతు పాత్లవత్ నూరియా నాయక్ తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలక తీతంగా ఏకగ్రీవం చేయాలని ప్రకటించారు. అయితే గ్రామ ప్రజలు అందరూ కలిసి దీని పై ఎలా స్పందిస్తారనేది వేచి చూడాలి. అదేవిధంగా ఎన్నికల్లో డబ్బులు వృధాగా ఖర్చు చేసే బదులు ఇలా అభివృద్ధి చేసే వ్యక్తులను, గ్రామ అభివృద్ధికి కృషి చేసే వాళ్లను ఎన్నుకోవాలని రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు.

## ప్లాస్టిక్ తో ముప్పు



**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 09, అక్షిత న్యూస్:** ప్లాస్టిక్ తో పర్యావరణానికి, జంతువులకు ముప్పు వాటిల్లుతుందని యమ ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల బాల్ భవన్ లో ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్లాస్టిక్ సంచుల కన్నా వస్త్రంతో తయారు చేసిన సంచులను వాడటం పర్యావరణ హితమన్నారు. అనంతరం వస్త్రాల సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, బండి రాధాకృష్ణ రెడ్డి, వీరు నాయుడు, అరుంధతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పొగాకు వాడుట నిషేధిద్దాం




**విద్యార్థులు వివిధ శాఖల సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన అధికారులు**

**వరంగల్,అక్షిత బ్యూరో:** నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం అవేర్నెస్ క్యాంపియన్ గురువారం దేశాయిపేట సికేఎం డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపల్ డాక్టర్ కె ధర్మరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం ఉద్దేశ్యము ప్రజలలో పొగాకు ఉత్పత్తుల వలన సంభవించే సమస్యల పైన అవగాహన కల్పించడం జరుగుతుందని, కార్యక్రమము దేశము, రాష్ట్రము, జిల్లా లెవల్ లో నే కాకుండా ప్రతి గ్రామస్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. ధూమపానము మాని వేయడానికి ఇష్టపడని వినియోగదారులకు సరైన సలహాలు ఇవ్వడం ఈ ప్రోగ్రాం ఉద్దేశ్యం అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో .వైద్య ఆరోగ్యశాఖ ఇబ్బందితోపాటు ఐసిడిఎస్, వివిధ లైన్ డిపార్మెంట్ల సమన్వయంతో పనిచేసి ప్రజలలో అవగాహన కల్పించి ధూమపానాన్ని నిరోధించాలని సూచించారు కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడారు టొబాకో కంట్రోల్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా పొగాకు ఉత్పత్తులను పొగాకు వాడడానికి నిషేధిస్తూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో కాలేజి,వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్,డాక్టర్ కొమురయ్య, డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ భరత్, స్థానిక డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ విజయపాల్ రెడ్డి,ఎన్సిసి అధికారి కెప్టెన్ డాక్టర్ సతీష్ కుమార్, అనిల్ కుమార్, సూపర్వైజర్లు, ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేసేందుకే 42% రిజర్వేషన్ల డ్రామా ఆడిన రేవంత్ ప్రభుత్వం

**బి.ఆర్.స్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ**



**అక్షిత న్యూస్ మునగాల** బీసీలను మోసం చేయడానికి 42% రిజర్వేషన్ల కల్పిస్తామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రామా ఆడిందని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారుగురువారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ,22 నెలల రేవంత్ రెడ్డి పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా 6 గ్యారెంటీలు 420 హామీల అమలులో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాలం వెలదీశాడని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా గ్రామీణ ప్రాంతాలలో పాలన పడావు పెట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని గొప్పగా మాయమాటలు చెబుతూ కాలం వెళ్లదీసి, నేడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు నందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆడిన స్థానిక సంస్థల ఎన్నికల డ్రామా రాష్ట్రంలోని బీసీలకు మరియు ప్రజలకు ఓటర్లకు అర్థం అయిపోయింది అని ఆయనఅన్నారుదేశంలో న్యాయ నిపుణులు సీనియర్ రాజకీయవేత్తలు నెత్తి నోరు కొట్టుకుని రేవంత్ రెడ్డి చెప్పిన 42 శాతం రిజర్వేషన్లు సాధ్యపడదని చట్ట ప్రకారం రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని మొరపెట్టుకున్న మొండిగా రేవంత్ ప్రభుత్వం మోసం చేసేందుకే హడావుడిగా చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లకు బిల్లు పెట్టి ఆమోదించి గవర్నర్ దగ్గర రాష్ట్రపతి దగ్గర ఆమోదం ముద్ర లేకుండానే ఎన్నికలకు వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, నేడు రాష్ట్ర హైకోర్టు విధించిన స్టే నిర్ణయంతో బీసీలను రేవంత్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేసిందనే విషయం అర్థమయిపోయిందని మొదటి నుండి బిఆర్ఎస్ పార్టీ చెప్పిందే నేడు నిజమైందని ఆయన తెలిపారు

## జి.ఓ.527,64లను రద్దుచేసి కనీస వేతనాలు ఇవ్వాలి:సిఐటియు




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, వసతిగృహాల్లో పని చేస్తున్న డైలీవేజ్ వర్కర్స్ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై సిఐటియు తలపెట్టిన నిరవధిక సమ్మె సత్తుపల్లి పట్టణంలో 28 రోజులుగా కొనసాగింది. సమ్మెలో భాగంగా పట్టణంలోని ఎస్టి హాస్టల్ దగ్గర హాస్టల్ వర్కర్స్ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె సందర్భంగా నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలిక పోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన హాస్టల్స్ డైలీవేజ్ కార్మికుల సమావేశంలో పాల్గొన్న గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ 2017 సంవత్సరంలో జారీ చేసిన జిఓ 527 ప్రకారం కేటరింగ్ విధానం అమలు చేశారని దీంతో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఒక్కసారిగా నెలసరి వేతనం 12 వేల నుండి 9,200 కు తగ్గించారని తక్షణమే అట్టి జీఓను రద్దు చేసి జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని,అలాగే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్థికశాఖ 2021 లో తెచ్చిన జిఓ 64 వల్ల డైలీ వేజ్ వర్కర్స్ కు నెలకు 4 నుండి 12 వేల రూపాయల వరకు తగ్గుతున్నాయని తక్షణమే అట్టి జీఓను రద్దు చేయాలని లేకుంటే సమ్మె ఉధృతం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు10 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని తక్షణమే విడుదల చేయాలని కనీస వేతనం 26 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు,ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని పనిచేస్తున్నవారందరినీ రెగ్యులర్ చేయాలని,వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సీతారత్నం,లక్ష్మీదేవి,పార్వతి, సత్యావతి,లక్ష్మి, నాగమణి, ఎల్లమ్మ,పద్మ,జమలమ్మ,సునీత రాఘవమ్మ,సత్యనారాయణ,వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చలో బస్ భవన్...

### ముందస్తు నేతల అరెస్టులు.



**రాజేంద్రనగర్ నియోజకవర్గం అక్షిత ప్రతినిధి:** పెంచిన బస్ టికెట్ ధరలను నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉద్యమకారులు అలాగే బిఆర్ఎస్ పార్టీ నేతలను గురువారం మైలర్ దేవ్ పల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్, నార్సింగి, శంషాబాద్ రూరల్ పోలుసులు ముందస్తు హౌస్ అరెస్టులు, స్టేషన్ అరెస్టులు చేశారు. బస్ భవన్ ముట్టడికి బిఆర్ఎస్ నేతలు నగరానికి చేరకుండా ముందస్తు అరెస్టులను చేసినట్లు తెలుస్తుంది. ముందస్తు అరెస్టులు చేసినవారిలో మాజీ శాసన మండలి ఛైర్మెన్ కే స్వామి గౌడ్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ,యూత్ అధ్యక్షులు అక్కేం రఘు యాదవ్, గుమ్మడికుమార్,జగన్,మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాల,అందె లక్ష్మణ్ రావు,పెట్లోళ్ల రూపరెడ్డి, శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు,ఫాక్స్ మాజీ ఛైర్మెన్ బురకుంట సతీష్,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చిన్నగండు రాజేందర్, వీరమళ్ళ హనుమంత్ ముదిరాజ్, గుంటి చరణ్,రాచమళ్ళ రమేష్,ఇతర నేతలు, కార్యకర్తలు ఉన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..... అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని ఐదు హామీలతో ప్రజల్ని మభ్యపెట్టిందని ఆరోపించారు. ఒక్క పింఛన్లు మాత్రమే అమలు చేస్తున్న ప్రభుత్వం ఉచిత బస్సు పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ మరోపక్క బస్సు ఛార్జిలను పెంచి ప్రజల జేబులకు చిల్లువేస్తుందని మండిపడ్డారు. పెంచిన బస్ ఛార్జిలను ప్రభుత్వం వెంటనే విర మించుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం దిగి వొచ్చేవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హేచ్చరించారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తివుతున్న ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నతధికారుల ఆదేశాల మేరకు అనంతరం బి ఆర్ ఎస్ నేతలను సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

లిమణికొండనుంచి హరీష్ రావు తో బస్ భవన్ బయలుదేరిన కార్తీక్ రెడ్డి....లిభారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ ఇచ్చిన చలో బస్ భవన్ పిలుపు మేరకు మణికొండ మునిసిపాలిటీ నుండి బయలు దేరి పుప్పాలగూడ నివాసి హరీశ్ రావును కలసి కార్తీక్ రెడ్డి వారి వెంట మెహదీపట్నం వద్ద బస్సు టిక్కెట్లు తీసుకుని మరీ బస్ భవన్ కు తరలి వెళ్ళిన స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, శ్రీశైలం, భాను చందర్, సుమనళిని, మహేందర్, సింగదాసరి శ్రీబాబు, రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, బాబు రావు, యాలల కిరణ్ తది తరులు. తరలివెళ్లారు.

ప్రస్తుత తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తూ ఆరు గ్యారంటీలు ఆరబెట్టి 420 హామీలు తుంగలో త్రొక్కి ఇంట్లోని ఆడవాల్ల కేమో అందల మెక్కించి ఫ్రీ బస్ అని మగవాళ్ళకు డబుల్ ఛార్జీలను ముక్కు పిండి వసులు చేయడం ఆనవాయితి కాగా బస్సు ఛార్జీలను రౌండ్ ఫిగర్ పేరిట ఒకసారి, టోల్ గేట్ గురించి ఒకసారి, విద్యార్థుల బస్సు పాసుల రెట్లు పెంచి, పండుగల సందర్భంగా రెట్టింపు చేస్తూ, ఎలెక్ట్రిక్ బస్సుల పేరిట మరో మారు ఛార్జీలను పెంచుతూ, ప్రజాస్వామ్య వ్యవస్తకే గొడ్డలి పెట్టుగా వ్యవహరిస్తూ అందుకు సంబంధించిన విషయమై సంబంధిత అధికారులను కలసి వినతి పత్రం ఇవ్వడానికి పార్టీ రాష్ట శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు బయలు దెరకుండా హౌస్ అరెస్ట్ పేర ఇంటి నుండి బయటకు రాకుండా అడ్డుకోవడం పోలీసు యంత్రాంగం చేసిన ప్రయత్నం కాగా ప్రజా స్వామ్యం మొత్తంగా కాగడా పెట్టీ వెతికిన కానరాణి పరిస్థితిలో కొంతమందినీ పోలీస్ స్టేషన్ లలో నిర్భంధించి, కొంతమందినీ వెళ్ళడానికి అనుమతి ంచిన దరిమిలా తమ తమ ఏరియాల నుండి భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు బస్సు టిక్కెట్లు తీసుకుని మరీ బస్ భవన్ కు రావడం మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డినీ కలవడం జరిగింది. అక్కడ మిగిలిన కార్యకర్తలను పోలీసులు దౌర్జన్యముగా అరెస్టులు చేయడం జరిగినది.



# తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం

### కార్మికుల యూనియన్ 4 వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

### సీఐ టియు



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా సిఐటియు కాటేదాన్ ఆఫీసులో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ 4 వ లిరాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆహ్వాన సంఘం చైర్మన్ పగడాల యాదయ్య పోస్టల్ ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన ఈనెల. 26 27 వ తేదీన ఇబ్రహీంపట్నం టౌన్ లో ఈ రాష్ట్ర మహాసభ జరుగుతుందని ఈ భారీ బహిరంగ సభ కు రాష్ట్రవ్యాప్తంగా నలుమూల నుండి మధ్యాహ్న భోజన కార్మికుల పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సుమారు 54 వేల పైచిలుకు కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా 25 వేల పాఠశాలలో 24 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు నుండి వండి పెడుతున్నారని అన్నారు. పెరిగిన ధరలతో పోలిస్తే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోడం లేదు ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పిల్లలు బడిబాట పట్టించేందుకు పేద పిల్లలకు పుట్టాడు మెతుకులు పెట్టే లక్ష్యంతో 2001 లో ఈ దేశంలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. ఈ పథకం వల్ల దళిత గిరిజన బహుజన వెనుకబడిన తరగతులకు చెందిన బడి పిల్లలలో స్కూలు డ్రాప్లు తగ్గాయి వారి అభివృద్ధికి దో వద పడుతుంది చాలు అని కానీ చాలి చాలని వేతనాలతో కార్మికులు జీవితాలు వెల్లబుద్ధిస్తున్నారు అన్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం నిరంతరం సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతున్నది కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వాళ్లకు న్యాయం జరిగే విధంగా చేకూర్చాలని అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారము 10,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు వై స్వప్న రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎం చంద్ర మోహన్, రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్, రంగారెడ్డి జిల్లా మధ్యాహ్న భోజన యూనియన్ ఉపాధ్యక్షుడు గణేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ శిరీష, రాధ,పరమేశ్వరి, అరుణ, పాల్గొనడం జరిగింది

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### ఐసీడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్.చంద్రకళ




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్.చంద్రకళ అన్నారు. ప్రాజెక్టు పరిధిలోని మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో గురువారం పోషణమాసం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ కిషోర బాలికలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించారు. విటమిన్, పోషకాలు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి మాట్లాడారు కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపెర్వైజర్స్ నాగమణి, లక్ష్మి, కేజీబీవీ ప్రిన్సిపాల్ వసంత, కెజిబివి టీచర్స్, ఎంఎల్హెచ్పి జ్యోతి, ఎఎన్ఎం ఝాన్సీ, అంగన్వాడీ టీచర్స్ ఊర్మిళ, జానకి, తిరుపతమ్మ, రజిత, సుశీల, మరియమ్మ ఆశావర్కర్లు ,కిషోరబాలికలు పాల్గొన్నారు

# పాస్ట్ ఫుడ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

### నిల్వ ఉంచిన మాంసంతో పాస్ట్ ఫుడ్ తయారీ





**మెట్ పల్లి, అక్షిత ప్రతినిధి :** పాస్ట్ ఫుడ్ సెంటర్లపై మున్సిపల్ శాఖ శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై దాడులు నిర్వహించి ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచిన వెజ్ మంచూరియా, చికెన్ మంచూరియాలను స్వాధీనం చేసుకొని డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఫ్రిజ్లో మాంసం, ఆహార పదార్థాలు నిల్వ ఉంచి తిరిగి మరుసటి రోజు వేడిచేసి ఇస్తున్నారని, ఇది సరైంది కాదని హెచ్చరించారు. మా సిబ్బంది దాడులు నిర్వహించి చికెన్ మంచూరియా, చికెన్ 65 వెజ్ మంచూరియాలు మిగిలిపోయిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకొని డంపింగ్ యార్డ్ కు తరలించడం జరిగిందన్నారు. మెట్ పల్లి పట్టణ హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, బేకరీలు, రెస్టారెంట్లు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఉంచి వండినచో మాంసంను ఫ్రిడ్జ్ లో పెట్టి మరుసటి రోజు వేడి చేసి ఇస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షాపు లైసెన్స్ ను రద్దు చేస్తామని, షాప్ లైసెన్స్ లేకుండా షాపు నడిపిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, శ్రీకాంత్, ముజీబ్ నాయక్ పాల్గొన్నారు.

## రామన్నపేట భవిత సెంటర్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ సందర్శన

**హాజరైన బత్తుల గణేష్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** మండల కేంద్రంలోని భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనౌన్యాయ్ కార్యక్రమంలో భాగంగా లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్ హాజరై లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులకి కల్పించే వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి, విద్యార్థులకి, రిసోర్స్ పర్సన్ తో చర్చించి, లీగల్ సెల్ ఉపయోగాలు తెలిపారు. అక్కడ విద్యార్థులకి ఉన్న ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, పెన్షన్, బ్యాంక్ అకౌంట్ లకి సంబంధించి ఉన్న సమస్యలు పరిష్కారం కోరారు. అనంతరం అక్కడి విద్యార్థులకి చేస్తున్న ఫిజియోథెరపీ సౌకర్యం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియోథెరపీస్ట్ శ్వేత, విద్యార్థులు ఉన్నారు

## మజీద్ పూర్‌లో జాతీయ సేవా పథకం



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** శామీర్ పేట్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్)వాలంటీర్లు అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని మజీద్ పూర్ లో గురువారం ఏడు రోజుల గ్రామ శిబిరం కార్యక్రమాన్ని కమిషనర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో ప్రతీ వాలంటీర్ విద్యార్థినులు చురుకుగా పాల్గొనాలని, ప్లాస్టిక్ రహిత గ్రామం నిర్మించాలని అందుకు గ్రామ ప్రజలంతా విద్యార్థులకు సహకరించాలని తెలిపారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులలో సేవా దృక్పథంతో పాటు సామాజిక స్పృహ, గ్రామ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్గుతుందన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్రవంతి,ఎస్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, పీడి డాక్టర్ హైమావతి, అధ్యాపక బృందం, గ్రామస్తులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కబడ్డీలో సత్తా చాటిన మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థి





**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థి కబడ్డీ లో సత్తా చాటాడు. జగన్ గూడ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి పి.రంగ అండర్ 19 ఎస్ జి ఎఫ్ ఐ కబడ్డీ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ తెలిపారు. త్వరలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే పాల్గొననున్నట్లు చెప్పారు. కబడ్డీలో సత్తా చాటిన విద్యార్థి రంగా ను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ నర్సారెడ్డి, పీడీ సురేందర్, పిఈటి వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేలచూపులు చూస్తున్న సిసి కెమెరాలు

**మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోజురోజుకు పెరిగిపోతున్న నేరాలు, ప్రమాదాలు.**

**ఐనా పట్టించుకోని పోలీసు వ్యవస్థ**




**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ డీసీపీ జోన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల అదుపుకు ఏర్పాటుచేసిన సిసి కెమెరాలు వెక్కిరిస్తున్నాయి. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ నుంచి వేరుపడిన మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను గుర్తించి రోడ్డు ప్రమాదలకు కారణమైన వాహనాలను గుర్తిం చేందుకు ఇప్పటికే పలువురు వ్యాపారవేత్తలు, బిజినెస్ మేన్స్,ఐలా విభాగం, రాజకీయ నాయ కులు, కులసంఘాలు, పరిశ్రమల నిర్వాహకులు, పాఠశాలల నిర్వాహకులు, వైన్స్ ల నిర్వాహకులు కల్లు వ్యాపారాలు ఇలా చెప్పుకుంటా పోతే అధికాశంఖ్యలో పోలీసుల పిలుపులో భాగంగా కోట్ల రూపాయలను సిసి కెమెరాలకోసం చెక్కుల రూపంలో, ధనరూపంలో పోలీస్ అధికారులకు చెల్లించారు.విరాళంగా సమాకూర్చిన డబ్బులతో కాలనీలతోపాటు ప్రధాన కరస్తాల్లో ఓల్డ్ కర్నూల్ రోడ్డు, మైలర్ దేవ్ పల్లి నుంచి ఆరంఘర్ ప్రాంతాల్లో సిసి కేనేరాలను ఏర్పాటు చేశారు అంత వరకు బాగానే ఉన్న సిసి కెమెరాల నిర్వహణ గాలికి వదిలేయడంతో సిసి కెమెరాల వ్యవస్థ అత్సవ్యాస్తంగా మారింది. కాలనీలలో దొంగతనలు జరుగుతున్నాయి,ఇంటిముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాలు కనిపించకుండా పోతున్నాయి. ముక్యంగా దోపిడీ దొంగల దౌర్జన్యాలు పెరిగి పోతున్నాయి. రాత్రి సమయాల్లో దోపిడీ దొంగలు సెల్ ఫోన్ లు డబ్బులు, ఒంటిపైనున్న ఆభరణాలు చోరిచేస్తున్నారు. విచ్చలవిడిగా దొంగలు పెట్రేగిపోతుంటే పోలీసులను ఆశ్రహించిన బాధితులకు నిరాసే ఎదురవుతుంది. అదేంటంటే సంఘటన జరిగిన ప్రతిచోటా పోలీసులు పెట్టించిన సిసి కెమెరాలు పనిచేయడంలేదు దొంగలను పట్టుకోవడం కష్టమని క్రైమ్ విభాగం అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.

ప్రజలకు రక్షణ కల్పిస్తారని సీసీ కెమెరాలు కోసం లక్షల కోట్లు చెల్లిస్తే ప్రజలకు మైలాడుదేవ్ పల్లి పోలీసులు సీసీ కెమెరాలు పనిచేయడం లేదని నేపంతో న్యాయం చేయడం లేదన్న విమర్శలు తీవ్ర స్థాయిలో వెలివెత్తుతున్నాయి. ముఖ్యంగా క్రైమ్ విభాగంలో నిత్యం పలాని తమ వస్తువులను పోగొ ట్టుకున్నామని బాధ్యతలు పోలీసులకు ఫిర్యాదులు చేస్తే ఏ ఒక్క చోరీ కేసులను క్రైమ్ పోలీసులు పరిష్కరించడం లేదు. దీంతో చేసేది లేక ప్రజలు ఇంటి ముఖం పట్టాల్సి వస్తుంది. సీసీ కెమెరాలు పనిచేయడం లేదని తెలిసినా పోలీసులు నేరాలు గడుస్తున్న వాటి నిర్వాహన బాగు చేయించక పోవడం అత్యంత బాధాకరమైన విషయమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాత కర్నూల్ రోడ్డు అయినటువంటి బండ్లగూడ నుంచి పల్లె చెరువు, మైలార్దేవ్పల్లి దుర్గా నగర్ చౌరస్తా, కాటేదాన్ చౌరస్తా, మధుబాన్ కాలనీ చౌరస్తా,బుద్వేల్ రైల్వే స్టేషన్ చౌరస్తా, అరాంఘర్, సాయిబాబా నగర్, బాబుల్ రెడ్డి నగర్, మార్కం డేయ నగర్, చౌరస్తాలలో ఎలాంటి ప్రమాదాలు అలాగే ఎలాంటి ఘోరాలు జరిగిన బాధితులు పోలీస్ స్టేషన్ కొచ్చి తమకు ఫలాన్నిచోట అన్యాయం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోలీసులు చెప్పేది ఒకటే అక్కడ సీసీ కెమెరాలు పనిచేయడం లేదు అంటూ సమాధానం ఇస్తున్నారు.

సీసీ కెమెరాలు పనిచేయడం లేదని ఆ విషయం తెలిసిన పోలీసులకు వాటిని బాగు చేయించాలన్న బాధ్యత లేదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఎసిపి డిసిపి వంటి పై అధికారులు కల్పించుకొని తగిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని పోలీస్ స్టేషన్ పరిధిలోని భారీత ప్రజలు కోరుకుంటున్నారు.

# సహజ ప్రసవం తల్లి బిడ్డలు సురక్షితం

**ఆరోగ్యంపై అవగాహనతోనే సురక్షిత ప్రసవం సాధ్యం**

**గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే సమాజ శ్రేయస్సుకు మూలం**

**గర్భిణీ స్త్రీలు ఆరోగ్య సూచనలు తప్పక పాటించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత సేవలతో సురక్షిత ప్రసవం**

**మండల వైద్యాధికారి యనగందుల నాగరాజు**



**నాగారం అక్షిత న్యూస్ :-** సమాజ ఆరోగ్య అభివృద్ధిలో భాగంగా గర్భిణీ ఆడబిడ్డ సహజ ప్రసవం ప్రోత్సాహానికి అవగాహన కార్యక్రమం గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మానికి మండల వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు నేతృత్వం వహించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, శారీరక మరియు మానసిక స్థితి పరిశీలన, సరైన ఆహార పద్ధతులపై చర్చ తో పాటు సహజ ప్రసాదం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించడమే కాకుండా, తల్లి బిడ్డల భద్రతపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్ర మంలో మొత్తం 43 మంది గర్భిణీ స్త్రీలకు పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్తపోటు, హిమోగ్లోబిన్ స్థాయి, బరువు, చక్కెర స్థాయి వంటి వివరాలను పరీక్షించి, అవసరమైన సలహాలు అందించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి యనగందుల నాగరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు శారీరకంగా, మానసికంగా సంతోషంగా ఉండాలని, ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం తేలికపాటి వ్యాయామం, నడకచేయడం వలన రక్త ప్రసరణ సక్రమంగా జరిగి, సహజ కానుపుకు శరీరం సహకరి స్తుందని తెలిపారు. అలాగే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా బిడ్డ పెరుగుదల సక్రమంగా జరుగుతుందని అన్నారు. గర్భధారణ సమయంలో ఇనుప మాత్రలు, పోలిక్ యాసిడ్, క్యాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. శుభ్రమైన నీరు తాగడం, విశ్రాంతి తీసుకోవడం, ఒత్తిడికి దూరంగా ఉండడం, గర్భిణి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పు జరిగితే ఉచిత ప్రసవ సేవలు, ప్రసూతి అనంతరం వైద్య పరీక్షలు, మాతృ శిశు కిట్టులు అందించబడతాయని తెలిపారు. అదనంగా ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధిలు కూడా పొందవచ్చని అన్నారు. అందుకే ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలని తెలిపారు. తల్లి సహజ ప్రసవం వల్ల తల్లి త్వరగా కోలుకోవడమే కాకుండా, బిడ్డకు సహజ రోగ నిరోధక శక్తి కూడా లభిస్తుందని అన్నారు. గర్భదారణ సమయంలో ఎలాంటి ఆహారాలు తీసుకోవాలో, వైద్యుల సూచన లేకుండా ఎలాంటి మందులు వేసుకోవద్దని, క్రమం తప్పకుండా ప్రభుత్వ హాస్పటల్ కు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్యాధికారి మాలోతు బిచ్చు నాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పి హెచ్ ఎన్ ఓ అరుణ కుమారి, సూపర్వైజర్ వినోద, రామచంద్ర, నర్సింగ్ ఆఫీసర్ సుజాత, సునీత, సరస్వతి, యాదగిరి, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

# "సమాచార హక్కు ద్వారా పారదర్శకత"

**సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య**




**కోదాడ అక్షిత ప్రతినిధి** కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు వారోత్సవాల సందర్భంగా "సమాచార హక్కు" పై సెమినార్ నిర్వహించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా, వక్తగా కోదాడ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, కె.ఆర్.ఆర్. కళాశాల పూర్వ విద్యార్థి సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య పాల్గొన్నారు ముందుగా సమాచార హక్కు గురించి కళాశాల సీనియర్ అసిస్టెంట్ కె.శాంతయ్య మాట్లాడుతూ. సమాచార హక్కు చట్టం పాలనలో అధికారులకు బాధ్యత పారదర్శకత పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రధాన వక్త ఉయ్యాల నరసయ్య మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం భారత ప్రజలకు సమాచారాన్ని పొందే హక్కు ఉంటుందని అన్నారు. దీనిద్వారా ఉద్యోగస్తుల్లో, పాలనాది కారుల్లో జవాబుదారితనాన్ని పెంచడానికి, అవి నీతిని అరికట్టడానికి ఇది మరింత ఉపయోగం దుతుందని ఆయన అన్నారు. పౌరులకు కావాల్సిన సమాచారాన్ని అధికార యంత్రాంగాన్ని అడిగి నప్పుడు సకాలంలో వారు అందించాల్సిన బాధ్యత వారికి ఉంటుందని ఆయన గుర్తు చేశారు. సమాచార హక్కు అనేది పౌరుల వాక్ స్వాతంత్ర్యమని, భావ ప్రకటన స్వేచ్ఛలో ఒక



భాగమని, ఈ చట్టాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ సమాచారంపై పౌరులకు సమాచారం ఉన్నప్పుడు నిఘా పెట్టడానికి అవకాశం ఉంటుందని, ఇలా ఉండటం వలన పాలించే వాళ్లను సమర్థవంతంగా పనిచేసేటట్లు చూడడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ప్రారంభ ఉపన్యాసం తెలుగు లెక్చరర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు చేయగా, అకాడమిక్ ఇన్చార్జి, ఎకనామిక్స్ లెక్చరర్ ఆర్. పిచ్చిరెడ్డి ముగింపు పలుకులు పలికారు.ఈ కార్యక్రమంలో జి. యాదగిరి, వి.బలభీమ రావు, ఆర్.రమేష్, బి. రమేష్ బాబు, కె. రామరాజు, జి.రవి కిరణ్, కె.సతీష్, పి.తిరుమల, ఎస్. గోపికృష్ణ, ఈ. నరసింహారెడ్డి, ఎస్.కె. ముస్తఫా, ఎస్.కె ఆరిఫ్, ఎన్.జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి. మమత, డి.ఎస్. రావు లతో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారంతోనే రక్తహీనతను నివారించవచ్చు

**ఐ సి డి ఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి వెల్లడి**

**నాంపల్లి, అక్షిత న్యూస్:** పోషణ్ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం నాంపల్లి మండల లోని ముష్టిపల్లి హైస్కూల్లో కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి బాలికలకు వివరించారు. బాలికలు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని అన్నారు.



చిరుధాన్యాలను మన పరిసరాల్లో దొరికే పండ్లను తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించవచ్చని అంతేకాక కొన్ని ఆరోగ్య సూత్రాలు పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ మునగాల శ్రీనివాసరావు, సూపర్వైజర్ వసంత , అంగన్వాడి టీచర్స్ సరస్వతి, సునీత, నిర్మల, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడి

**రాజ్యాంగం పై దాడే**

**చేగువేరా స్ఫూర్తితో మతోన్మాద ధోరణులకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి : పిడిఎస్ యు పిలుపు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ప్రపంచ యువతకు స్ఫూర్తినిచ్చిన విప్లవకారుడు కామ్రేడ్ ఎర్నెస్టో చేగువేరా వర్ధంతి సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో విప్లవ చైతన్యంతో నిండిన స్ఫూర్తితో చె గువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వంగూరి వెంకటేష్ సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ నేటి భారతదేశం చేగువేరా చూపిన దారిని అత్యవసరంగా అవసరం అన్నారు. మతం కులం భాష పేరిట దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్న శక్తులు సామ్రాజ్యవాద బానిసత్వానికి దారితీస్తున్నాయి. అని కావున భారత దేశ యువత




ఆ జ్వాలలను ఆర్పే తరం కావాలి అని అన్నారు.అలాగే దేశంలో రోజురోజుకు మత విద్వేషాలు రెచ్చగొడుతున్నాయని దళితులు మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సంఘ పరివార్ శక్తులు మత ముసుగులో అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి ఒక దళిత వర్గానికి చెందిన న్యాయవేత్తపై బూటుతో దాడి చేయడం అత్యంత అమానుషం రాజ్యాంగంపై జరిగిన దాడి అని పేర్కొన్నారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న అసహన దళిత వ్యతిరేక మతోన్మాద ధోరణులను ప్రతిబింబిస్తోందని తెలిపారు.ఇలాంటి అగ్రకుల అహంకార దాడులు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసే ప్రమాదంతో కూడుకున్నవి. బిఆర్ గవాయ్‌పై దాడి చేయడం అంటే భారత రాజ్యాంగ విలువలను అవమానించడం అని ఆయన విమర్శించారు.ఈ సంఘటనపై ప్రభుత్వం స్పందించి కఠినంగా వ్యవహరించి నిందితుడిపై మరియు అతని వెనుక ఉన్న శక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు డిమాండ్ చేసింది. కామ్రేడ్ ఎర్నెస్టో చేగువేరా స్ఫూర్తితో మతోన్మాద అణిచివేత ధోరణులపై దేశవ్యాప్తంగా నిరసన ఉద్యమాలు జరగాలని యువత సమానత్వం న్యాయం ప్రజాస్వామ్య విలువల రక్షణ కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చింది. విద్యార్థినులపై కాషాయ ముసుగులో దాడులు చేయడం హేయమైన చర్య. ఇది రాజ్యాంగం ఇచ్చిన హక్కులను స్వేచ్ఛను హరించడమే నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వ సిద్ధాంతంగా మారింది అని వెంకటేష్ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమం లో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ జిల్లా నాయకులు సురేష్ అన్వేష్ హరిచంద్ర అశోక్ శ్రీను శ్రీకాంత్ నరేందర్ కోటేష్ లక్ష్మణ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# లాల్ గడి మలక్ పేట్ లో పర్యటించిన ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి** అలియాబాద్ మున్సిపల్ లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో గురువారం మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పర్యటించారు. గ్రామంలోని పలు కాలనీలో తిరుగుతూ ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో మురికి నీటి కాలువ ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, శామీర్ పేట్ మండల బీజేపీ అధ్యక్షులు కొలివి కృష్ణ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు కైర యాదగిరి, లాల్ గడి మలక్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ లు అశోక్, కైర రమేష్, మాజీ ఎంపీటీసీ అలా రాజిరెడ్డి, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బస్ చార్జీల పెంపుకు నిరసనగా మేడ్చల్ లో బీఆర్ఎస్ ధర్నా

**కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీలను బాకీ పత్రాల పంపిణీ**

**ధర్నా చేస్తున్న నాయకులను అరెస్టు చేసిన పోలీసులు**





**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ పిలుపు మేరకు గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్ ఛార్జీలకు నిరసనగా మేడ్చల్ బస్ డిపో ముందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. అంతకుముందు మేడ్చల్ మార్కెట్ నుండి ర్యాలీగా వస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 6 గ్యారంటీలను అమలు చేయడం లేదని షాపులలో, ప్రజలకు కర పత్రాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. మేడ్చల్ ఆర్టీసీ డిపో ముందు బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు జోక్యం చేసుకొని బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికలముందు 6 గ్యారంటీ పథకాలు ఇస్తానని చెప్పి అధికారంలోకి రాగానే మాట మార్చిందన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలకు తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, మేడ్చల్ సొసైటీ చైర్మన్ రణదీప్ రెడ్డి, పార్టీ నాయకులు మెట్టు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రాజు, సుదర్శన్, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయానికి ప్రింటర్ బహుకరణ

### దేవినేని తరుణ్ నలిని



**అక్షిత న్యూస్ మునగల** మునగాల గ్రామానికి చెందిన దేవినేని సీతారామయ్య పెద్ద కుమారుడు దేవినేని నలంద శ్రీనివాస్ రిటైర్డ్ ఆర్మీ ఎయిర్ఫోర్స్ అధికారి 22 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్ను స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి బహుకరించారు, ఇట్టి ప్రింటర్ను జాతీయ ఎయిర్ఫోర్స్ డే సందర్భంగా గురువారం దేవినేని సీతారామయ్య చిన్న కుమారుడు కోడలు దేవినేని తరుణ్ నలిని దంపతులు తహసిల్దార్ సరితకు అందజేశారు, కార్యాలయ అవసరాల నిమిత్తం ప్రింటర్ను అందజేసిన దేవినేని సీతారామయ్య కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా తహసిల్దార్ అభినందించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ ఆటలు



**వరంగల్,అక్షిత బ్యూరో:** బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీల మనో భావాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్ అన్నాడు. రిజర్వేషన్ల అంశంలో ప్రభుత్వం ఎటు తేలని నిర్ణయాలు తీసుకుంటుందని బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకు నేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి, అగ్రవర్ణ వ్యక్తులతో కేసులు ఏపించి కావాలని కొత్త నాటకానికి తెరతీసారనీ. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారనీ. ఇప్పుడు బీజేపీ ని దోషిగా చూపెట్టడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు సిగ్గు కూడా లేకుండా పోయిందని దీనిని బీసీ వర్గాలకు క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి తమకు జరిగిన అన్యాయం పట్ల ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని అన్నారు.

## ఎర్రోళ్ల విజ్జయ్య మృతి

### మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ విజ్జయ్య ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు.

# పర్యావరణ పరిరక్షణలో మేము సైతం

### మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటిన గీతం అధ్యాపకులు విద్యార్థులు

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** పర్యావరణ స్థిరత్వం,దానిపై అవగాహన,విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బందిలో సంఘటిత భావాన్ని ప్రోత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని మహిళా సాధికారత విభాగం (డబ్ల్యూఈసీ) గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది.పచ్చదనం, పరిశుభ్రత,మరింత స్థిరమైన





ప్రాంగణ వాతావరణాన్ని పెంపొంది ంచడంలో గీతం కుటుంబ సభ్యులంతా సమిష్టి బాధ్యత తీసుకునేలా ప్రేరేపించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.గీతం ప్రాంగణంలోని ఎంపిక చేసిన ప్రాంతాలలో మొక్కలు నాటడంలో అంతా ఉత్సాహ ంగా పాల్గొని,పర్యావరణ పరిరక్షణలో గీతం నిరంతర నిబద్ధతను పునరుద్ఘాటించారు. మహిళా సాధికారత విభాగం చైర్ పర్సన్ ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్

ఈ సందర్భంగా మాట్లాడుతూ, పర్యావరణ స్పృహను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.ఇటువంటి కార్యక్ర మాలు పర్యావరణ సమతుల్యతకు దోహదపడటమే కాకుండా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న వారందరిలో సోదర భావం,సమిష్టి కృషి, తమదనే భావనను పెంపొందిస్తాయన్నారు. రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సీనియర్ అధ్యాపకురాలు ప్రొఫెసర్ ఎం.అక్కలక్ష్మి, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణ రావు,ఎస్టేట్ అధికారి ఎం.సతీష్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, అందరినీ ఉత్సాహపరి చారు.మహిళా సాధికారత విభాగం సభ్యులు, పలువురు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మొక్కలు నాటడంలో చురుకుగా పాల్గొన్నారు.వారి సమిష్టి కృషి, ఐక్యతా స్ఫూర్తి,

ఉమ్మడి ఉద్దేశ్యాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించడమే గాక,గీతం సంస్కృతి,సామాజిక బాధ్యతలను మరోమారు వెల్లడించింది.

## 11న అంగరంగవైభవంగా రాయదుర్గంలో మల్కంచెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలోని మల్కం చెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట 09వ తేదీ గురువారం నుండి11వ తేదీ శనివారం రోజు న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద శాస్త్ర పండితులచే అంగరంగ వైభవం గా నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు. కావున గ్రామస్తులు, పెద్దలు, చిన్నలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులై ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వుండేలా అమ్మవారి ఆశీస్సులు పొందే అదృష్టం నోచుకోగలరని రాయదుర్గం బస్తీ ప్రజలు కోరుతున్నారు. అలాగే అమ్మ వారి ఆలయ నిర్మాణం కోసం కృషి చేసిన ఆర్డీవో, కలెక్టర్, ఎం ఆర్. ఓ పోలీసు ఉన్నత అధికారులు, సిబ్బంది కి ఈ సందర్భంగా రాయదుర్గం ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. రాయదుర్గం నందు నూతనంగా నిర్మితమైన దేవాలయంలో, స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర, దక్షిణాయము, శిరదృతువు ఆశ్వయుజ బహుళ పంచమి శనివారం రోహిణి నక్షత్రయుక్త వృచ్చిక లగ్నమందు 11-10-2025 ఉ. 9.05 ని.లకు శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ట జరుపబడును ఈ దైవ కార్యక్రమం నందు భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు అని రాయదుర్గం వాస్తవ్యులు తెలిపారు. 10-10-2025 శుక్రవారం రోజున

**ఉదయం 6 గం.ల సాయంత్రం పూజా**

శయ్యాది వాసం, హారతి, మంత్రపుష్పం,తీర్థప్రసాద వితరణ జరుగును.అలాగే

11-10-2025 శనివారంఉదయం 6 గంటలకు గణపతి పూజ,మండప పూజ, హోమంశ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనం అభిషేకం,హారతి,అర్చన,నివేదన,మంత్రపుష్పంపూర్ణాహుతి హోమం,తీర్థప్రసాద వితరన 4 గంటలకు బోనాల కార్యక్రమం జరుగుతుంది.గణపతి పూజ, మండప పూజ, హోమం, ద్విధివాసం, హోమం, పుష్పాదివాసం హోమం ఫలాదివాసం హోమం, హారతి తీర్థప్రసాద వితరణ లో భక్త మహాశయులు పాల్గొనీ విజయవంతం చేయవలసింది గా రాయదుర్గం వాస్తవ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌కి బీసీ సంఘాల సంపూర్ణ మద్దతు...



**జూబ్లీహిల్స్ అక్షిత ప్రతినిధి..** బి సి బిడ్డ నవీన్ యాదవ్ కి కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే పార్టీ టికెట్ కేటాయించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మిత్ర బృందం. బిసిల ముద్దుబిడ్డ నవీన్ యాదవ్ కు కాంగ్రెస్ హై కమాండ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే పార్టీ టికెట్ కేటాయించడం సంతోషదాయకం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బిసి బిడ్డకు నవీన్ యాదవ్ కి ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం గొప్ప విశేషం. చిన్న శ్రీశైలం యాదవ్ సుపుత్రుడైన నవీన్ యాదవ్ ఇంతకుముందు కూడా ఎమ్మెల్యేకు పోటీ చేయడము జరిగింది సామాజిక సేవలో తన నియోజకవర్గానికి చేసిన సేవలు చిన్న శ్రీశైలం యాదవ్ , పుత్రుడైన నవీన్ యాదవ్ కి ప్రజా బహుళ్యం లో మంచి పేరు ఉంది బీసీ ఉద్యమ సందర్భంగా జరుగుతున్న ఈ ఎన్నిక అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం. ముస్లిం సోదరులందరూ కూడా తమ పూర్తి మద్దతు నవీన్ యాదవ్ కి తెలపడం జరిగింది.

నవీన్ యాదవ్ ప్రజల మనిషి పేదల గుండెల్లో ఉన్న వ్యక్తి ఆయనకు గెలిపించటానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ ప్రజలందరూ ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీస్ వాళ్ళతో ఉన్న సంబంధాల మూలంగా నూటికి నూరు శాతం గెలుస్తున్నాడు. బీసీ సంఘాలు కుల సంఘాలు అందరు కూడా నవీన్ యాదవ్ కి పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలుపడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ తో పాటు యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి మహేందర్ యాదవ్, యూత్ అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు మధు యాదవ్, గుడుగే శ్రీనివాస్ యాదవ్ లక్ష్మీనారాయణ యాదవ్ సినిమా ఆర్టిస్ట్ లు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.